దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
బుధవారం , 25 - 2 -2026

# రామవరం ప్రజలకు తక్షణం మంచినీటి సరఫరా చేయాలి

### కాంగ్రెస్ నాయకుడు మోరే రమేష్ కుమార్ డిమాండ్

**తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 24 :**



భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని రామవరం ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోరే రమేష్ కుమార్ ఆరోపించారు. గత ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి రాష్ట్ర ప్రభుత్వ నిధులు మిషన్ భగీరథ పథకం కింద దాదాపు రూ.3 కోట్లతో, అలాగే కేంద్ర ప్రభుత్వ జల్ యోజన పథకం కింద రూ.8 కోట్ల వ్యయంతో ఎనిమిది లక్షల లీటర్ల సామర్థ్యం గల భారీ వాటర్ ట్యాంక్ నిర్మించినప్పటికీ, ఇప్పటివరకు అది ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగి 28 నెలలు గడిచినప్పటికీ రామవరం పరిధిలోని దాదాపు ఆరు డివిజన్ల ప్రజలకు సరైన మంచినీటి సౌకర్యం లేకపోవడం విచారకరమని అన్నారు. ముఖ్యంగా వేసవికాలం ప్రారంభమైన ఈ సమయంలో కూడా పూర్తయిన వాటర్ ట్యాంకులను ప్రారంభించకుండా పైపులైన్ల మరమ్మత్తు పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రామవరం ప్రజలు తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని, అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి పూర్తయిన వాటర్ ట్యాంకులను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో రామవరం ప్రాంత ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని కాంగ్రెస్ పార్టీ తరపున మోరే రమేష్ కుమార్ హెచ్చరించారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపులో వనమా కీలకం

### - మాజీ మంత్రి వనమాను సన్మానించిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలు బట్టు మంజుల





**తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 24 :**

హోరాహోరిగా జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కార్పొరేటర్ లు విజయం సాధించడంలో మాజీ మంత్రి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కృషి ఎంతో ఉందని పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచి కార్పొరేటర్ లుగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రజాప్రతినిధులు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావును మర్యాద పూర్వకంగా కలసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ని శాలువాతో సన్మానించి సత్కరించిన అనంతరం బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల మాట్లాడుతు అధికారంలో కాంగ్రెస్, సిపిఐ పార్టీల ఎత్తులను చిత్తు చేస్తు 8 మంది కార్పొరేటర్ లను గెలిపించడంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కృషి గురించి అందరికి తెలుసన్నారు.

# గిరిజన విద్యారంగా చెరువు పరిష్కరించాలి: టి పి టి ఎఫ్




**తొలి సమయం , ఇల్లందు;ఫిబ్రవరి, 24.**

గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్న టిపిటిఎఫ్ డిమాండ్లుతెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) గిరిజన సంక్షేమ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసనలు నిర్వహించనుంది. ప్రధాన డిమాండ్లు:అన్ని గిరిజన సంక్షేమ హాస్టళ్లను ఆశ్రమ పాఠశాలలుగా మార్చాలి.పండిట్స్, పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలి. సిఆర్టిలు, డైలీ వేజెస్ వర్కర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలి.గిరిజన సంక్షేమ శాఖలో ప్రత్యేక సర్వీస్ రూల్స్ రూపొందించాలని.ఈ సమస్యల పరిష్కారానికి ఈనెల 26న ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ముందు నిరసన ఉండగా, మార్చి 10న గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయం ముందు మరో నిరసన నిర్వహించనున్నట్లు టిపిటిఎఫ్ పేర్కొంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్టిలు, డైలీ వేజెస్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 24**

ఇటీవలే జరిగిన పెబ్బేరు మునిసిపాలిటీ ఎన్నికలలో కౌన్సిలర్ గా గెలిచి మున్సిపల్ చైర్మన్ గా శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి గ్రామ సర్పంచ్ సుజాత రాజశేఖర్, ఆధ్వర్యంలోఆయన ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన కూడా సర్పంచ్ ఉప సర్పంచ్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్ కుమార్,మండల కాంగ్రెస్ నాయకులు భీరం రాజశేఖర్ రెడ్డి, ఎల్ల స్వామి, మాజీ ఉపసర్పంచ్ మార్ల కురుమూర్తి, తిరుపతయ్య, గోవిందు, పరుశరం, కిరణ్, నారాయణ, వీరబ్రహ్మం, పరమేష్, శ్రీధర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 24**



హైదరాబాద్‌లోని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ స్నేహ పూర్వక, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలు మరియు ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలపై ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీకి లభించిన ప్రజాభిమానం, స్థానిక నాయకత్వం సమిష్టి కృషి ఫలితమే ఈ విజయమని సీఎం గారు పేర్కొన్నారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమన్వయం ప్రశంసనీయమని అన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి నాయకుడికి, గెలుపొందిన పార్టీ అభ్యర్థులకు, తన తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు..అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల ఆశయాలు, నియోజకవర్గ అవసరాలపై కూడా చర్చించినట్లు సమాచారం. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.. ఈ సమావేశం పార్టీ బలోపేతానికి, నియోజకవర్గ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు..

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

### విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి: ప్రిన్సిపాల్ పరశురాములు

**తొలి సమయం కొత్తగూడ 24 ఫిబ్రవరి 2026**



గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మరియు చీఫ్ సూపరింటెండెంట్ ఆర్. పరశురాములు తెలిపారు.ఈ పరీక్షా కేంద్రంలో గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి 115 మంది ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల దామరావంచ నుండి 108 మంది, కస్తూర్బా కళాశాల బ్రాహ్మణపల్లి నుండి 85 మంది, మహాత్మ జ్యోతిబా పూలే కళాశాల గుమ్ముడూరు నుండి 150 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.పరీక్షలు ఫిబ్రవరి 25, 2026 నుండి మార్చి 13, 2026 వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడతాయి. పరీక్షల నిర్వహణకు అవసరమైన సదుపాయాలు, భద్రతా చర్యలు పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరీక్షా హాలులో మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని స్పష్టం చేశారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకుని ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ప్రిన్సిపాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ అధికారి ఎం.డి. షయాద్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఐదు పెండింగ్ డి ఎ బకాయిలు చెల్లించాలి




### జిల్లా కోశాధికారి కొప్పుల నాగరాజు తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్

**తొలి సమయం మహబూబాబాద్ ఫిబ్రవరి 24:**

జిల్లా శాఖ కోశాధికారి నాగరాజు అధ్యక్షతన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన నిరసన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగముని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఐదు డి ఏల పెండింగ్ బకాయిలు ఉండడం వల్ల ఉద్యోగులు ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గృహ నిర్మాణ, అనారోగ్య, పిల్లల చదువుల విషయంలో ఆర్థిక నిర్ణయాలు తీసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు పెనుగొండ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేవలం పోరాటాల ద్వారా మాత్రమే హక్కులు సాధించబడతాయని సిపిఎస్ విధానం దేశవ్యాప్తంగా ఉద్యోగులను అభద్రతా భావంలోకి నెట్టిందని దేశవ్యాప్త ఉద్యమాలు, నిరసనలు మండల స్థాయి నుంచే ఇంకా తీవ్రతరం కావాలని ఉద్యోగులు దశల వారి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సిపిఎస్ ఉద్యోగులు లక్ష్మణ్, చంద్రం, శోభారాణి,అన్నపూర్ణ, సత్యవతి, సంధ్య,ఏడుకొండలు, వినయ్, సురేష్,శివరంజని, లావణ్య, రాము , ఝాన్సీ రాణి,రమ్యశ్రీ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుల శిక్షణా కార్యక్రమంలో శ్రమదానం





**తొలి సమయం కొత్తగూడ 24 ఫిబ్రవరి 2026**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అధ్యక్షుల శిక్షణా కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత, సామాజిక బాధ్యత, సేవాభావం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రతి నాయకుడు ప్రజలకు ఆదర్శంగా నిలవాలంటే సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన సూచించారు.శిక్షణా కార్యక్రమం ద్వారా పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని తెలిపారు.పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో, ఐక్యంగా పనిచేస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు.

# గౌరవ డాక్టరేట్ అందుకోబోతున్న కేరళ తంత్రిక ఆచార్యుడు బ్రహ్మ శ్రీ కుసుమ ప్రదీప్ కుమార్

### - తంత్రిక విధాన్ జ్యోతిష్య, దివ్య శాస్త్ర సేవలకు అంతర్జాతీయ గుర్తింపు




Asia International Culture Research University
International Accreditation Organization IAO (USA)
ASIA INTERNATIONAL CULTURAL ACADEMY
Unit of UGFT Regd. Under NITI AAYOG Govt. of INDIA 84 22/2023
An ISO 9001:2005 Academy

To : DATE : 14.02.2026
Mr/Ms/ Mis : Kerala Tantrika Aacharyan Brahma SRI KUSUMA PRADEEP KUMAR TANTRI
Maha Sastha Tantra Peedom, Telangana
Subject : Conferring Letter – Honorary Doctorate Award

Award of Honor's

We are pleased to inform you that in receipt of your application and profile has been approved by the management of Asia International Culture Academy (Asia International Culture Research University) after scrutinizing your profile and application, we have decided to felicitate you with Honorary Doctorate Award in the category of TANTRIKA VIDHAN ASTROLOGY & DIVINITY on the occasion of Academy. (This program details will be informed shortly) at 28.02.2026, Hosur wishing you

All The best



**కొత్తగూడ, తొలిసమయం :**

తంత్రిక విద్యా, జ్యోతిష్య మరియు ఆధ్యాత్మిక రంగాల్లో విశిష్ట సేవలందిస్తూ భక్తుల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్న కేరళ తంత్రిక ఆచార్యన్ బ్రహ్మ శ్రీ కుసుమ ప్రదీప్ కుమార్ తంత్రి కు గౌరవ డాక్టరేట్ అందుకోబోతున్నారు.అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కలిగిన ఆసియ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అనుబంధ సంస్థ అయిన ఆసియ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో తంత్రిక విధాన్ ఆస్ట్రాలజీ & డివినిటీ విభాగంలో ఈ గౌరవ పురస్కారం ప్రదానం చేయనున్నారు.తంత్రి గారి దీర్ఘకాలిక ఆధ్యాత్మిక సేవలు, తంత్ర శాస్త్ర ప్రచారం, జ్యోతిష్య మార్గదర్శకతలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం అకాడమీ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక లేఖలో వెల్లడించింది.ఫిబ్రవరి 28, 2026న హోసూర్‌లో నిర్వహించనున్న ప్రత్యేక వేడుకలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు.ఆధ్యాత్మిక రంగంలో ఆయన కృషి సమాజానికి దిశానిర్దేశం చేస్తోందని, ఈ గౌరవం తంత్రి గారి సేవలకు తగిన గుర్తింపేనని అనుచరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామపంచాయతీలో గల పాఠశాలలకు 20 కుర్చీల వితరణ



**తొలి సమయం,ఇల్లందు;ఫిబ్రవరి, 24**

మిట్టపల్లి సర్పంచ్. నాగార్జున. ఇల్లందు మండలం మిట్టపల్లి గ్రామపంచాయతీ లోగల పలు పాఠశాలలకు 20 కుర్చీలను వితరణ చేసిన మిట్టపల్లి సర్పంచ్ నాగార్జున ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటానని తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.